# 43. ప్రపంచ తెలుగు సన్మానం

బస్సులో కూర్చున్నా మా అప్రావు ప్రశ్నలు వేయటం మానలేదు. బస్సోచోట ఆగినపుడు మావాడు నా భుజాలు పట్టుకు ఊపుతూ "చూడు, చూడూ! అదేమిటీ?" అన్నాడు పోస్టాఫీసు కేసి చూపుతూ

అక్కడ బోర్డుమీద "తంతె తపాలు కార్యాలయము" అని ఉంది. "అదేంటీ?" ఈ తపాలు కార్యాలయం తంతేగాని పని జేయదా?" అంటూనే ఆ బిల్డింగుకే వ్రేలాడుతూన్న ఓ బ్యానర్ కేసి చూపేడు "అదేంటీ" అంటూ! దానిమీద "సత్వర టపాల సర్వీసు" అంటూ ఇంకేమో రాసి ఉంది. "ఇదేం భాషరా భాయీ? చాలా కొత్తగా ఉంది. మన తెలుగూ చాలా అభివృద్ధి చెందినట్లే ఉంది సుమా!" అని నోరు వెళ్ళబెట్టేడు అప్రావు.

"ఇంకా అభివృద్ధి చేయటానికే గదరా, ఈ సభలూ నీకు సన్మానమూనూ!" అని అంతటితో ఆపేనువాడిని.

ఆ మర్నాడు ఆదివారం కావటాన్న అప్రావు వచ్చాడని తెలిసి మా మిత్ర బృందం అంతా వచ్చిపడ్డారు మా ఇంటికి.

కుశల ప్రశ్నలయ్యాక గోవింద్రావు "అరే భయ్యా, ఆఫ్రికాలో కెమేరాలు చవగ్గా దొరుకుతాయట గదా! ఒకటి పంపరాదుట్రా! ఇక్కడ ధరలు మండిపోతున్నాయ్!" అన్నాడు

"ఆఫ్రికాలో బంగారం రోడ్లమీదే దొరుకుతుందట గదాండీ! వచ్చే ముహూర్తాల్లో మా ఇంట్లో రెండు పెళ్ళిళ్లున్నాయ్! ఓ కిలో బంగారం పంపగూడదమా!" అంది సుజాతా రాణి బుంగమూతిపెట్టి.

"సరేగానీ, మా పెద్దబ్బాయి మొన్ననే పదో క్లాసు ప్యాసయ్యేడు. వీడిని ఆఫ్రికా పంపుదామనుకుంటున్నాను. అక్కడ డాక్టరేటు చదివించాలనుంది. ఏమంటావురా, అప్పారావూ! నీవెంట తీసుకుపోరాదూ" అనడిగేడింకొకడు.

సుబ్రావ్‌గాడు మాత్రం "పోరినీ! నీకు సన్మానమా! ఈ మాత్రానికి ఇంత దూరం వచ్చేవుట్రా!" అని జాలిగా చూసేడు అప్పారావుని

"శకున పక్షిలా అలా అంటావేమిట్రా మనవాడికి సన్మానం చేస్తే మనందరికీ చేసినట్లు కాదా!" అని కోప్పడబోయాను సుబ్రావును. కానీ, వాడు తగ్గలేదు.

"మా ఆఫీసులో గుంటనక్క సూపరింటెండెంట్ అని ఓ పెద్ద మనిషున్నాడు. వాడిక్కూడా సన్మానం చేస్తున్నారులే. మనవాడిని ఆ గుంటనక్క ప్రక్కనే కూర్చోబెడుతున్నారేమో అనినా బాధ" అన్నాడు సుబ్రావు.

కానీ, అప్రావు ఈ మాత్రానికి బెదిరే ఘటం కాదు. నవ్వి ఊరుకున్నాడు.

ఆ సాయంత్రం సభలు చూద్దామని బయల్దేరాం. ఓ నాలుగు రోడ్ల కూడలి దగ్గర నాలుగు స్థంభాలు పాతి వాటికి ఓ కాషాయ రంగు గుడ్డ తగిలించి ఆ గుడ్డమీద "విద్యారణ్య" గేటు అని రాసి ఉంది.

"ఔరా! మనవాళ్లెంత సృజనాత్మక దృష్టిగల వాళ్లూ! ఎంత సింపుల్‌గా కట్టారో చూడూ!" అని సంతోషించేడు అప్రావు!

అక్కడి నుండి సభాస్థలానికి చేరేం. జనం మందలు మందలుగా, తండోపతండాలుగా ప్రోగయి ఉన్నారక్కడ.

ఆహా! ఎంత తెలుగు భక్తి వీళ్ళకి! అని మేమిద్దరం జాయింటుగా సంతోషిస్తూ, జనాన్ని చీల్చుకుని దారి చేసుకుంటూ గేటువద్దకు చేరేం!

"స్టాప్" అని గర్జించిందో పోలీసు కంఠం మేము లోపలికి పోబోతూంటేః

"అయ్యా! ఈయన సుప్రసిద్ధ అప్రావుగారు. ఆఫ్రికా నుంచీ వచ్చేరు. వీరికి సన్మానం కూడా ఉంది. లోపలికి పోనివ్వండి!" అని నేను అభ్యర్థించేనా ఎర్రటోపీని!

"సన్మానం, గిన్మానం జాంతానై! ఇయాల చిన్మా

టాక్స్ డాన్సులు! ఈక ఆ డాన్సు ట్రూపులో వాడిలా లేడే! పోనివ్వు!" అనరిచేడు ఇంకో టోపీగాడు.

"అరే! ఆఫ్రికన్ సింహాలు కూడా ఇంత బాగా గర్జించవు! మన పోలీసులు చాలా గట్టివాళ్ళు సుమా!" అన్నాడు. అప్రావు అవమానపు ఏడుపును దిగమింగి నవ్వేస్తూ.

ఇంతలో గేటు దగ్గర గగ్గోలు పుట్టింది. సిన్మా తార్లు వస్తున్నారు, తప్పుకోండి, తప్పుకోండంటూ పోలీసులు లాఠీలు తిప్పుతూ జనం మీద పడ్డారు. జనం కకావికలై చెల్లా చెదుర య్యేరు.

"వండ్రఫుల్, వండ్రఫుల్! మనం చిన్నపుడు స్టంట్ సిన్మాల్లో చూసినవన్నీ గుర్తొస్తున్నాయిరా! అందులో హీరో ఇలాగే కర్రుచ్చుకుని విలన్లను చితకదన్నేవాడు!" అని సంతోషించేడు అప్రావు.

ఆ మర్నాడు మా వాడిని ఎలాగో లోపలికి చేరవేసేను. ఘనంగా సన్మానం జరిగింది. ఓ పెద్దమనిషి మైకుముందు నుంచుని పేర్లు చదువుతూంటే వలంటీర్లు "టైమయిపోతోంది రావయ్యా సామీ!" అన్నట్లుగా సదరు సన్మానితుడిని స్టేజీ మీదికి ఈడ్చుకు రావటం, ఆయన మెళ్లో ఓ దండా, శాలువా వేసి, ఓ బ్రీఫ్ కేస్ మొహాన్న కొట్టి "పోవయ్యా టైమయిపోతోంది" అన్నట్లు వదిలేయటం అంతా పకడ్బందీగా జరిగి పోసాగింది.

వెయ్యినూట పదార్లిస్తారనుకున్నాను గానీ ఈ జా

న్నర దండ, పావలా శాలువాల్తో సరిపెడ్తారనుకో లేదు" అని వాపోయేడు మా ప్రక్కనే కూర్చున్న ఓ సన్మానితుడు.

"ఎంతన్యాయం! మా ఊర్నించి వచ్చి పదిరోజులుగా పదిమంది చేత చెప్పించుకుంటే గానీ సన్మానాల లిస్టులో నా పేరు చేర్చలేదు. ఇప్పటికి ఖర్చులక్రిందే రెండొందలయింది. కనీసం మాటపదార్లన్నా ఇవ్వాల్సింది! ఈ శాలువా ఏం చేసు కోను" అని వాపోయేడు మరో సన్మానితుడు.

ఇంతలో ఓ వాలంటీరు వచ్చి వాళ్ళిద్దరి చెవుల్లో గుస గుస లాడేడు.

"అయ్యా సన్మానం చేయాల్సిన వాళ్ళింకా చాలా మందున్నారు దండలు, శాలువలు అయిపోయాయ్! తెచ్చేం దుకు టైము లేదు. క్షమించాలి! బ్రీఫ్ కేస్ ఉంచుకు దండలూ శాలువాలూ ఇచ్చేయండి, ఎలాగో సర్దుకుంటాం" అని ప్రతి మాలేరు.

వాళ్ళిద్దరూ అలాగే నిల్చున్నపాళంగా కూలబడి మూర్ఛపోయేరు. వాలంటీర్లు దండలూ, శాలువాలూ తీసు కుని వేదిక మీదికి పరుగెత్తేరు.

మైకులోంచి "అప్రావ్‌గారు, ది గ్రేట్ ఆఫ్రికన్ తెల్గూమాన్" అంటూ ఎవరో పిలిచారు.

చూద్దును గదా! అప్రావు నా ప్రక్కనే మూర్ఛపో యున్నాడు.

(జూలై 1975)